# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 196 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | బుధవారం 8 అక్టోబర్ 2025


### పేద విద్యార్థికి వైద్య విద్య..

## ఇదే కూటమి సర్కార్ లక్ష్యం

- మంత్రి సత్యకుమార్
- కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదు
- గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు
- పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశాం
- గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయి




**విశాఖపట్నం,**

గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్

- మిగతా3లో



### దివాళీకి ముందే

## పీఎం కిసాన్

- చివరిసారిగా 20వ విడత నిధులు.. ఆగస్ట్ 2న ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి వేదికగా విడుదల
- ఇక 21వ విడత నిధులు నవంబర్- డిసెంబర్‌లో రావాల్సింది ఈసారి మాత్రం చాలా ముందుగానే రైతుల అకౌంట్లలో పడనున్నట్లు వార్తలు
- దీపావళి పండక్కి ముందే రైతులకు శుభవార్త అందించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది
- ఇటీవల భారీ వర్షాలు, వరదల ధాటికి ప్రభావితమైన పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 27 లక్షల మంది రైతులకు 21వ విడత డబ్బులు ముందే అకౌంట్లో పడ్డాయి.

### మూడు పార్టీలనూ "లోకల్"

## ముంచేస్తుందా?

- స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు
- మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది.
- పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది.
- 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది
- ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది
- పైస్థాయిలో అగ్రనేతలు కలిసికట్టుగా ఉన్నా... కిందిస్థాయి నాయకల మధ్య సఖ్యత లేదు



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది. 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అడ్వాంటేజీ ఉంటుంది. అంగబలం, అర్థబలం సమృద్ధిగా ఉండటంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ ప్రాంతంలో కూడా గెలిస్తే మేలు జరుగుతుందని ప్రజలు సహజంగా భావిస్తారు. అందుకే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎక్కువగా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తూ ఉంటాయి.. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,

- మిగతా3లో

### ప్రజల జీవితాలతో

## చెలగాటం



- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండేళ్లు కావొస్తోంది
- ఈ ప్రభుత్వం పట్ల ప్రజలకు భ్రమలు తొలగిపోయాయి
- "ఈ ప్రభుత్వం కళ్లార్పకుండా అబద్ధాలు చెప్తోంది
- జంకు లేకుండా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తోంది
- వ్యవస్థలన్నీ నిర్వీర్యం, అరాచకం, అవినీతి కనిపిస్తున్నాయి
- సీఎం చంద్రబాబుకు పాలనపై ధ్యాస లేదు. పూర్తిగా పాలన గాడితప్పింది

**తాడేపల్లి**

చంద్రబాబు ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, పార్లమెంటు పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండేళ్లు కావొస్తోందని..

- మిగతా3లో



### మీరు సగం..

## మేము సగం

- విజయానికి ఇది ఒప్పందం!
- ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.
- మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

### కల్తీ మద్యం నిందితుల్లో

## ఎంతటివారున్నా వదిలిపెట్టం

- మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలో మద్యం మాఫియా తయారు చేసింది జగన్ కాదా?
- దక్షిణాఫ్రికాలో వైకాపా పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా?
- జగన్ సోదరుడు అవినాష్‌కు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి లేవా?



**మచిలీపట్నం**

కల్తీ మద్యం నిందితుల్లో ఎంతటివారున్నా వదిలిపెట్టబోమని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. " రాష్ట్రంలో మద్యం మాఫియా తయారు చేసింది జగన్ కాదా? దక్షిణాఫ్రికాలో వైకాపా పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా? జగన్ సోదరుడు అవినాష్‌కు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి లేవా? రాష్ట్రంలో కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నాం. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచిపెట్టం, అవసరమైతే పీడీ

- మిగతా3లో



### ఐరాసలో పాక్ దురాగతలను

## ఎండగట్టిన భారత్

- ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో పాకిస్తాన్ సైన్యం.. 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, సామూహిక నరమేధానికి పాల్పడింది
- 1971లో పాకిస్తాన్ చేసిన దురాగతాలను బయటపెట్టింది.
- జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హితవు



## బీహార్‌లో కొత్త పొత్తు?

- చిరాగ్, పీకే జట్టు కడుతారా..?
- లోక్ జనశక్తి పార్టీ, జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం
- ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ జేడీయూ తో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు.
- మిగతా 43 స్థానాలను ఎల్‌జేపీ సహా చిన్నచిన్న పార్టీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నాయి.



## రూ.24,634 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం

- నాలుగు మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని 18 జిల్లాలను అనుసంధానం చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రస్తుత భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 894 కి.మీ. మేరకు విస్తరించనున్నాయి.

# మీరు సగం.. మేము సగం

**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగర్‌బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్‌జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ



దిశగా పాసవాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ-కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం. ఇదిలాఉంటే.. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులాల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పాటు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (సర్), నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఎన్నికల అంశంగా నిలవనుంది. ఎన్డీఏ, ఆర్జేడీ నేతృత్వంలోని మహా గర్‌బంధన్‌ల (ఇండియా కూటమి) మధ్య హోరాహోరీగా పోరు సాగే అవకాశముంది.

# బెంగాల్‌లో బీజేపీ వర్సెస్ టీఎంసీ

**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్‌లో ప్రకృతి విపత్తు రాజకీయ రంగు పులుముకుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఇద్దరు బీజేపీ నేతలపై దాడి జరగడంతో, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం మొదలైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించగా, విపత్తును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా బదులిచ్చారు. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తులు ఉత్తర బెంగాల్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ఘటనల్లో ఇప్పటివరకు 30 మందికి పైగా మరణించగా, పలువురు గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కాటాలో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వెళ్లిన బీజేపీ ఎంపీ ఖగెన్ ముర్ము, సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్‌లపై స్థానికులు దాడి చేశారు. ఈ దాడిలో ఎంపీ ముర్ము ముఖం, ముక్కు నుంచి రక్తం కారుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ దాడి వెనుక తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని బీజేపీ ఆరోపించగా, ప్రతిపక్షాలు చేస్తున్న "ఫొటో-ఆప్ రాజకీయాల" వల్లే ప్రజాగ్రహం వ్యక్తమైందని టీఎంసీ కొట్టిపారేసింది. ఈ దాడి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. "వరద బాధితులకు సేవ చేస్తున్న మా పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేపై జరిగిన దాడి గ్భ్రాంతికరం. ఇది ఇతరుల భావాలను పట్టించుకోలేని టీఎంసీ తత్వాన్ని, రాష్ట్రంలో దారుణంగా ఉన్న శాంతిభద్రతల పరిస్థితిని తెలియజేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ





కార్యకర్తలు రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధాని విమర్శలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంతే ఘాటుగా బదులిచ్చారు. "విపత్తు సమయంలో ప్రజలు కష్టాల్లో ఉంటే, ప్రధాని ఎలాంటి విచారణ లేకుండా ఈ ఘటనను రాజకీయం చేయడం దురదృష్టకరం. ఎలాంటి ఆధారాలు, విచారణ నివేదికలు లేకుండానే టీఎంసీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం" అని ఆమె 'ఎక్స్'లో స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయ వేదికల నుంచి చేసే ట్వీట్లతో నేర నిర్ధారణ జరగదని ఆమె హితవు పలికారు. ఈ ఘటనపై బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను పునరుద్ధరించాలని సూచించారు. మరోవైపు, ఈ విపత్తు కారణంగా డార్జిలింగ్, మిరిక్ వంటి ప్రాంతాల్లో అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి. బాధితుల కుటుంబాలకు రూ. 5 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి హోంగార్డు ఉద్యోగం ఇస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు.

# ఐరాసలో పాక్ దురాగతలను ఎండగట్టిన భారత్


**న్యూఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు భారత్ దీటైన జవాబిచ్చింది. ఈ సందర్భంగా 1971లో పాకిస్తాన్ చేసిన దురాగతాలను బయటపెట్టింది. ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో పాకిస్తాన్ సైన్యం.. 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, సామూహిక నరమేధానికి పాల్పడిందని తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగా కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేసింది. అంతర్జాతీయ వేదికలు, మరీ ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో పదే పదే కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తి భారత్ చేతిలో తీవ్ర పరాభవానికి గురవుతూ.. ప్రపంచ దేశాల ముందు పరువు తీసుకుంటున్న పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పినా.. మళ్లీ మళ్లీ కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి వేదికపై తీసుకురావడంతో పాక్ చేసిన అన్యాయాలను భారత్ ఎత్తిచూపింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కాశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు ఈసారి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది.'మహిళలు, శాంతి మరియు భద్రత అనే అంశంపై జరిగిన చర్చలో భాగంగా.. పాకిస్తాన్ వైఖరిని ఖండిస్తూ.. 1971లో ఆపరేషన్ సెర్చ్‌లైట్ పేరుతో పాకిస్తాన్ సైన్యం తూర్పు పాకిస్తాన్‌లో (ప్రస్తుతం బంగ్లాదేశ్) జరిపిన 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు వంటి సామూహిక నరమేధ నేరాలను భారత్ గుర్తు చేసింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీష్ పర్వతనేని.. జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హితవు పలికారు. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత మిషన్‌లో కౌన్సిలర్‌గా ఉన్న సైమా సలీమ్.. కాశ్మీరీ మహిళలు



దశాబ్దాలుగా లైంగిక హింసను అనుభవిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేయడంతో.. వాటికి పర్వతనేని హరీష్ ఈ కౌంటర్ ఇచ్చారు. ఏటా భారత్‌పై.. మరీ ముఖ్యంగా వారు ఆశపడే భారత భూభాగమైన జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలను దురదృష్టవశాత్తు తాము వినాల్సి వస్తోందన్నారు. మహిళలు, శాంతి మరియు భద్రత అజెండాలో భారత్ అద్భుతమైన రికార్డు కలిగి ఉందని ఈ సందర్భంగా హరీష్ పర్వతనేని స్పష్టం చేశారు. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పెరుగుతున్న డిమాండ్‌లను అణిచివేసేందుకు పాకిస్తాన్ సైన్యం మార్చి 25వ తేదీన రాత్రి.. తూర్పు పాకిస్తాన్‌లో (బంగ్లాదేశ్) ఆపరేషన్ సెర్చ్‌లైట్ మొదలుపెట్టింది. ఈ ఆపరేషన్ సెర్చ్‌లైట్‌లో భాగంగా ఆ ప్రాంతంలో పాక్ సైన్యం సామూహిక హత్యలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడింది. ఈ దారుణాల్లో 4 లక్షల మందికి పైగా మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి. కాశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ చేస్తున్న నిరాధార ఆరోపణలకు.. భారత్ ఆపరేషన్ సెర్చ్‌లైట్ నరమేధ దురాగతాలను గుర్తు చేసి.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

## డీబీటీ నగదు బదిలీ ద్వారా ప్రభుత్వానికి రూ. 4.31 లక్షల కోట్లు ఆదా

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**ముంబై :** వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మొత్తాల్ని ఆయా లబ్దిదారులకు నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్న విషయం విదితమే. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి అక్షరాలా నాలుగు లక్షల 31 వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని మీకు తెలుసా. ఇది నిజం. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న కేంద్రమంత్రి ఈరోజు విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించారు. ఈ ఆధునిక వ్యవస్థ విదేశీ కరెన్సీ లావాదేవీలను రియల్-టైమ్(తక్షణమే) ప్రాతిపదికన పూర్తి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం, ముంబైలో విదేశీ కరెన్సీని సెటిల్ చేయడానికి 36 నుండి 54 గంటలు పడుతుందని.. ఇవాళ ప్రారంభించిన గిఫ్ట్ సెటిల్ మెంట్ వ్యవస్థతో ఈ సమయం చాలా ఆదా అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. ఫలితంగా భారత్ ఇప్పుడు, హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన చేరిందని మంత్రి తెలిపారు. దేశంలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్, ఆధార్, %ఖ్రూ×%, డిజిలాకర్ వ్యవస్థల్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఎలా ముందుకెళ్తున్నామన్న విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు టెక్నాలజీ వారధిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. గోప్యతను కాపాడుతూ, ప్రతి పౌరుడిని ఉద్ధరించేలా, టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. తద్వారా దేశం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇప్పటి వరకూ భారత్‌లో ఉన్న బ్యాంకులు లేదా కంపెనీలు అమెరికా డాలర్లు, యూరోలు, యెన్ వంటి విదేశీ కరెన్సీల్లో లావాదేవీలు చేయాలంటే, అవి ఇప్పటివరకు హాంకాంగ్, టోక్యో లేదా లండన్ బ్యాంకుల ద్వారా సెటిల్ చేసేవి. ఈ ప్రక్రియకు 36 నుండి 54 గంటల సమయం పట్టేది.

**దీని ప్రయోజనాలు:**

గిఫ్ట్ ట్రాన్సాక్షన్స్ ద్వారా భారత్ ఇప్పుడు హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన నిలిచింది.
విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్స్‌లో సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయి.
బ్యాంకులు, కంపెనీలు, ఇన్వెస్టర్లకు తక్కువ సమయంలో సులభమైన లావాదేవీలు జరిగే వీలు.
భారత్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ హబ్‌గా ఎదగడంలో ఇది కీలకం.

## బీహార్‌లో కొత్త పొత్తు?



బీహార్‌లో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల లో కొత్త పొత్తు కుదిరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ జేడీయూ తో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు. బీహార్‌లోని మొత్తం 243 స్థానాల్లో ఎన్డీఏ కూటమిలోని ప్రధాన పార్టీలైన బీజేపీ, జేడీయూ తలో 100 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నాయి. మిగతా 43 స్థానాలను ఎల్‌జేపీ సహా చిన్నచిన్న పార్టీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నాయి. అందులో 25 స్థానాలు ఎల్‌జేపీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. కానీ ఎల్‌జేపీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్ మాత్రం.. తన పార్టీకి 40 అసెంబ్లీ స్థానాలు కావాలని అడుగుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 5 స్థానాలు కేటాయిస్తే ఐదింట గెలిచామని, ఇప్పుడు 40 స్థానాలు కేటాయించాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఒకవేళ 40 స్థానాలు ఇవ్వకపోతే కూటమి నుంచి బయటికి వచ్చేందుకు రెడీగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. ఎన్డీఏ కూటమిలో షీట్ల షేరింగ్‌పై తాను బీజేపీతో మాత్రమే మాట్లాడుతానని, జేడీయూతో సంబంధం లేదని అన్నారు. అంటే నితీశ్ కుమార్ అంటే తనకు గిట్టదని ఆయన మరోసారి చెప్పకనే చెప్పారు. బీజేపీ కూడా తన డిమాండ్‌ను ఒప్పుకోకపోతే.. ఏ క్షణంలోనైనా కూటమి నుంచి బయటికి వెళ్లే ఆప్షన్ తనకు ఉన్నదని అన్నారు. ప్రశాంత్ కిషోర్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేస్తే సగానికిపైగా స్థానాల్లో పోటీచేయవచ్చని, ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కూడా ఉంటాయని చిరాగ్ ఆలోచన అని, అది అతని ప్లాన్ బీ అని ఎల్‌జేపీ వర్గాలు చెబుతున్నాయి.

## రూ.24,634 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ.. రూ.24,634 కోట్ల విలువైన నాలుగు మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని 18 జిల్లాలను అనుసంధానం చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రస్తుత భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 894 కి.మీ. మేరకు విస్తరించనున్నాయి.

**నాలుగు ప్రాజెక్టులు ఇవే..**

వార్ధా - భూసావల్ - 3వ, 4వ లైన్ - 314 కి.మీ (మహారాష్ట్ర)
గోండియా - డోంగర్‌గఢ్ - 4వ లైన్ - 84 కి.మీ (మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్)
వడోదర - రత్లం - 3వ, 4వ లైన్ - 259 కి.మీ (గుజరాత్, మధ్యప్రదేశ్)
ఇటార్సి - భోపాల్ - బినా 4వ లైన్ - 237 కి.మీ. (మధ్యప్రదేశ్)

కేబినెట్ ఆమోదం పొందిన ఈ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్ సుమారు 3,633 గ్రామాలకు కనెక్టివిటీని పెంచుతుంది. ఇది దాదాపు 85.84 లక్షల జనాభాకు ప్రయోజనం కలిగించనుంది. పెరిగిన ఈ రైల్వే లైన్ సామర్థ్యం భారతీయ రైల్వేలకు మెరుగైన కార్యాచరణను అందిస్తుంది. ఈ ప్రాజెక్టులు ప్రయాణికులు, వస్తు సేవలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందించనున్నాయి. ఈ నూతన ప్రాజెక్టు సాంచి, సాత్పురా టైగర్ రిజర్వ్, భీంబెట్కాలోని రాక్ షెల్టర్, హజారా జలపాతం, నవేగావ్ నేషనల్ పార్క్ మొదలైన ప్రముఖ గమ్యస్థానాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. ఇది పర్యాటకులకు అనువైన రవాణా మార్గాన్ని అందించనుంది. బొగ్గు, కంటైనర్లు, సిమెంట్, ఫ్లై యాష్, ఆహార ధాన్యాలు, ఉక్కు మొదలైన వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టు ఉపకరించనుంది. రైల్వే లైన్ సామర్థ్యం పెంపుదల కారణంగా ఫలితంగా 78 ఎంటీపీఏ(సంవత్సరానికి మిలియన్ టన్నులు) పరిమాణంలో అదనపు సరుకు రవాణా జరగనుంది.

## దివాళికి ముందే పీఎం కిసాన్

**న్యూఢిల్లీ** శంలోని చాలా మంది రైతులు పీఎం కిసాన్ 21వ విడత నిధుల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పొచ్చు. చివరిసారిగా 20వ విడత నిధులు.. ఆగస్ట్ 2న ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి వేదికగా విడుదల చేశారు. ఇక 21వ విడత నిధులు నవంబర్- డిసెంబర్‌లో రావాల్సింది ఈసారి మాత్రం చాలా ముందుగానే రైతుల అకౌంట్లలో పడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీపావళి పండక్కి ముందే రైతులకు శుభవార్త అందించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఏ విడత డబ్బులైనా అర్హులందరి ఖాతాల్లో ఒకేసారి పడుతుంటాయి. కానీ ఈసారి కాస్త భిన్నంగా ఉంది. ఇటీవల భారీ వర్షాలు, వరదల ధాటికి ప్రభావితమైన పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 27 లక్షల మంది రైతులకు 21వ విడత డబ్బులు ముందే అకౌంట్లో పడ్డాయి. కొంతైనా ఈ డబ్బులు వారికి పంట పెట్టుబడి సాయంగా ఉపయోగపడుతుందని కేంద్రం భావించింది. దీంతో.. ఇప్పుడు మిగతా లబ్ధిదారులకు.. దీపావళి పండక్కి ముందే అకౌంట్లో వేయాలని చూస్తోంది. పీఎం కిసాన్ స్కీమ్ రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం ఉద్దేశించింది. ఏటా రూ. 6 వేలను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద నేరుగా రైతుల అకౌంట్లో జమ చేస్తుంటుంది. దీనిని ఒకేసారి కాకుండా.. 3 విడతల్లో 4 నెలలకు ఓసారి రూ. 2 వేల చొప్పున వేస్తుంది. అయితే.. పీఎం కిసాన్ డబ్బులు పొందాలంటే కచ్చితంగా ఇ- కేవైసీ చేయించుకోవాలి. దీనిని కామన్ సర్వీస్ సెంటర్లలో బయోమెట్రిక్ ద్వారా, పీఎం కిసాన్ పోర్టల్‌లో ఓటీపీ వెరిఫికేషన్ ద్వారా, పీఎం కిసాన్ యాప్‌లో ఫేస్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చు. ఆధార్- బ్యాంక్ అకౌంట్ లింక్ కాకపోయినా.. బ్యాంకింగ్ వివరాలు సరిగా లేకపోయినా.. అనర్హులుగా తేలినా రూ. 2 వేలు అకౌంట్లో పడకపోవచ్చు. రైతులు ముందుగానే లబ్ధిదారుల జాబితాను చెక్ చేసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. అక్కడ బెనిఫిషియరీ లిస్ట్‌పై క్లిక్ చేయాలి. తర్వాత రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం పేర్లు సెలక్ట్ చేసి.. గెట్ రిపోర్ట్‌ను సెలక్ట్ చేయాలి. అక్కడ లిస్టులో మీ పేరు ఉందో లేదో చెక్ చేసుకోవచ్చు. అక్కడ లిస్టులో మీ పేరు లేకుంటే మీ అకౌంట్లో రూ. 2 వేలు పడవని అర్థం చేసుకోవాలి. ఇటీవల అనర్హుల ఏరివేత కూడా కొనసాగుతోంది. 2019 తర్వాత భూమి కొనుగోలు చేసిన రైతులు కూడా ఈ పథకం కింద డబ్బులు పొందేందుకు అనర్హులు.

# వందేమాతరం టీం చేస్తున్న సేవా కార్యక్రమాలు భేష్

డి యస్ పి శివనారాయణ స్వామి.

తనకల్లు మండల, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):

కళ్ళ ముందు ఏమైనా ప్రమాదం జరిగితే మనకెందుకులే అని వెళ్ళిపోయే నేటి సమాజంలో, ఆపద సమయంలో మానవత్వంతో మేమున్నాం అని మండలంలోని కొక్కంటి క్రాస్ కి చెందిన కొంతమంది యువకులు గ్రూపుగా ఏర్పడి వందేమాతరం టీం ఏర్పాటు చేశారు.2017 వ సంవత్సరంలో ఏర్పడిన ఈ టీం ఇప్పుడు మండలంలోని కాకుండా జిల్లాలో కూడా మంచి పేరు తెచ్చుకుంది. ఆపద సమయంలో గానీ, పేదరికంలో ఉన్న వారికి తగిన సహాయాన్ని అందిస్తూ అందరి మన్నలను పొందుతూ ఉంది. తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో గత ఆరు సంవత్సరాలనుండి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వందేమాతరం టీం మండల పరిధిలోని అనేక గ్రామాలలో గ్రామసభలు నిర్వహణ, గ్రామాలు సందర్శన లో భాగంగా కొక్కంటి క్రాస్ లో వందేమాతరం టీం సభ్యులను, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాగేపల్లి చలపతి పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్న టీం సభ్యులను డియస్పీ శివనారాయణ టీం సభ్యులను కలసి అభినందించి, టీం సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమలు భేష్ అంటూ వారి



సేవా కార్యక్రమలను కొనియాడారు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాగేపల్లి చలపతి డియస్పికి టీం చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. 24 గంటలు ఫ్రీ అంబులెన్సు అందుబాటలో ఉంటుందన్నారు. ఫ్రీజర్ బాక్స్, కౌలిఫ్టర్, కూడా ఉన్నాయన్నారు. గర్భవతులకు పౌష్టిక ఆహారం అందిచడం, ఎవురు అయితే ఆర్థిక ఇబ్బందులు వల్ల చదువులు చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, పేదల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడం, హాస్టల్ లో విద్యార్థులకు మంచి నీటి కోసం పైపులైన్ చేయించడం, పేద ప్రజలకోసం ఉచితంగా ఉచిత వైద్య శిబిరలు ఏర్పాటు చేయించడం, ఒకటి, రెండు కాదు అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు అనేక సేవా కార్యక్రమలు నిర్వహిస్తు ఉంటారు అని అన్నారు.సోసియల్ మీడియాలో, ట్విట్టర్ లో, పేస్ బుక్ లో, వివిధ ప్రధాన దిన పత్రికలలో నిత్యం వందేమాతరం టీం చేస్తున్న సేవా కార్యక్రమలు నేను కూడా చూస్తూ ఉంటాను కాబట్టి ఈ రోజు టీం సభ్యులను కలవడం చాలా అందంగా ఉంది అంటూ, వందేమాతరం టీం సభ్యులు చేస్తున్న సేవలు భేష్ అంటూ డియస్పి వారి సేవను ప్రశాంచించడం జరిగింది. రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు అందరికన్నా ముందు వందేమాతరం టీం, ఫ్రీ అంబులెన్సు, టీం సభ్యులు ప్రమాదలకు గురైన వారికి చేస్తున్న సేవలు చుస్తే భగవంతుడు వీరికి ఎంతటి గొప్ప మనసును ఇచ్చాడో అని అక్కడ ఉన్నవారికి అందరికి అర్థం అవుతుందని టీం సభ్యులు చేస్తున్న సేవలను డియస్పికి వివరించారు.డియస్పికి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి పూల మాలతో శాలువతో సత్కరించడం జరిగింది. అందురు కలసి తినేటి విందు తో ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి పోలస్ సిబ్బంది వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కొండ్ల రమేష్, సంకు వెంకటరమణ గోవిందుబాలకృష్ణ, సద్ధగంటల విశ్వనాథ్ బక్కసం నవీన్, బాగేపల్లెసుబ్బయ్య హరీష్ శ్రీనాథ్ కార్తిక్ ప్యాన్సిస్టోర్ శ్రీనివాసులు రిపోర్టర్ శీనప్ప, షాకీర్ రాజశేఖర్ నాయక్ చారుపల్లి హరీష్ గడిసుధాకర్ తండేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారద హైస్కూల్లో జిఎస్టి 2.0 పై వ్యాసరచన పోటీలు

తనకల్లు మండల, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):




మొలకలచెరువులోని శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మంగళవారం జిఎస్టి 2.0 పై వ్యాసరచన పోటీలు సెమినార్లు నిర్వహించారు. ఈ పోటీలు ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. పాఠశాలలో జీఎస్టీ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల రేట్లు మునుపటితో పోల్చితే తగ్గిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో క్విజ్, స్వీయ రచన, మరియు సెమినార్ పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సనత్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అండర్ 17 కబ్బడి పోటీలలో జిల్లాస్థాయికి ఎంపికైన సలీం

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 పోటీలలో శ్రీ శారద హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న సలీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సనత్ కుమార్ తెలిపారు. నియోజకవర్గ కబ్బడి పోటీలు మంగళవారం మదనపల్లిలో నిర్వహించారు అందులో శ్రీ శారద హై స్కూల్ విద్యార్థి సలీం మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలకు విద్యార్థులను సంసిద్ధం చేయడంలో ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్ ప్రముఖ పాత్ర వహించారు. విద్యార్థి జిల్లా స్థాయికి ఎందుకు రావడంతో ఉపాధ్యాయులు సలీంని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారి గెలుపుకు దోహద వహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్ ను శ్రీ వాణి సనత్ కుమార్ అభినందించారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

తనకల్లు మండల, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):

తనకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో మండల వైద్యశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల వేతనాలను పెంచాలని, పని భారం తగ్గించాలని, ఆశా వర్కర్లకు అన్ని రకాల సెలవులను మంజూరు చేయాలని, దహన సంస్కారాలకు 20000 రూపాయలు చెల్లించాలని, 5జి సిమ్ కార్డు మరియు మొబైల్ లు అందించాలని, నాణ్యమైన యూనిఫామ్ అందించాలని, టీఏ,డీఏలు చెల్లించాలని, ఏ.ఎన్.ఎం. మరియు జి.ఎన్.ఎం. శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు శాశ్వత ఉద్యోగం కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆషా కార్యకర్తలను పెంచాలని, అదనపు బాధ్యతలను, రికార్డులను, పని భారం తగ్గించాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు



## గిరిజనులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో విఫలమయ్యారు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):

గిరిజనులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో విఫలమయ్యారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార దాటుతున్న గిరిజన ప్రజలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడంలో విఫలమయ్యారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, నాయకులుటి ఏడుకొండలు తెలిపారు. మంగళవారం బాపట్ల లోని గల సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్పొరేషన్ లను పునరుద్ధరిస్తామని గిరిజన ప్రజల ఆర్థిక స్థితిగతులను మారుస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. ఎటువంటి పూజకత్తులు లేకుండా గిరిజన ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి సుమారు 5 లక్షల రూపాయలు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా చేయకపోతే, సిపిఐ, గిరిజన సమాఖ్య నుంచి ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.




## టి. నర్సాపురం ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తల ధర్నా


టి నర్సాపురం మండలం, రిపోర్టర్ మంగరాజు (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న పని భారంతో పాటు నెలలో అనేక సందర్భాల్లో పీ హెచ్ సి ల సమావేశాలు, హై రిస్క్ కేస్లను పి హెచ్ సి యు హెచ్ సి తీసుకువెళ్ళటం వల్ల వచ్చే వేతనంలో ఎక్కువ భాగం విధి నిర్వహణకే ఖర్చు అవుతున్నాయనీ ,చాలీ చాలని వేతనాలతో ఆశా వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతుమనీ ప్రస్తుత పాలకులు మేము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారనీ, అధికారంలోకి వచ్చి17 మాసాలైనా హామీని అమలు చేయలేదనీ,రాజకీయ వేదింపులు ఆగలేదనీ ,మరణించిన ఆశాలకు మట్టికర్చులు ఇవ్వాలని,నాణ్యమైన ఫోన్స్, యూనిఫాం, రికార్డ్స్, మెడికల్ లీవులు,పండగ సెలవులు, క్యాజువల్ లీవులు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ఆశాలుగా మార్పు చేయాలనీ, ఇతర డిమాండ్స్ పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా ఆశ వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాకానీ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలనీ ,అప్పటివరకు ఆశా లతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు వేతనం చెల్లించాలనీ అన్ని రకాల సెలవులు(జాతీయ సెలవులు, పండుగ సెలవులు, వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవ్స్, మెడికల్ లీవ్స్) మరణించిన ఆశ వర్కర్లకు దహన సంస్కారాల నిమిత్తం 20,000 చెల్లించాలనీ,5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్ నాణ్యమన యూనిఫామ్స్,పి హెచ్ సి కి వెళ్ళిన ప్రతి సందర్భంలో టి ఏ, డి ఏ లు,ఏఎన్ఎం, జి ఎన్ ఎం, శిక్షణ పొందిన ఆశా లకు పర్మినెంట్ పోస్టుల భర్తీ కల్పించాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశా ల అదనపు నియామకం ప్రభుత్వమే చేపట్టాలని, రికార్డ్స్ మరియు అదపు పనులు చేయిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలనీ,ఎ.పి అశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ద్వారా శాఖలైన టీ నర్సాపురం మండలం యూనియన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన (ధర్నా) కార్యక్రమం చేపట్టారు.

## వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీసీ నాయకులు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



వాల్మీకి జయంతి వేడుకలు సందర్భంగా ఘన నివాళులర్పించిన బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్, బీసీ బడుగు బలహీన వర్గాల బాపట్ల జిల్లా అధ్యక్షులు చిరంజీవిల నరసింహారావు, మరియు బీసీ నాయకులు ఘన నివాళులర్పించారు,

## కల్తీ మద్యం నిందితుల్లో ఎంతటివారున్నా వదిలిపెట్టం

-మొదటిపేజీ తరువాయి

యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం. కల్తీ మద్యం తయారీని గుర్తించింది ఎక్సైజ్ అధికారులే. నిరంతరం పర్యవేక్షిస్తున్నాం కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకున్నాం. మా పార్టీ వాళ్లు ఇద్దరు ఉన్నారని తెలిసిన వెంటనే.. వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయించాం. వారు ఎన్నికల ముందు మాత్రమే మా పార్టీలోకి వచ్చారు. కల్తీ మద్యంపై శాఖాపరంగా సమగ్ర విచారణ జరుగుతోంది. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## పేద విద్యార్థికి వైద్య విద్య.. ఇదే కూటమి సర్కార్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. 'జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## మూడు పార్టీలనూ "లోకల్" ముంచేస్తుందా?

-మొదటిపేజీ తరువాయి

జనసేన నేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అగ్రనేతలు మాత్రం కలసికట్టుగానే ఉన్నారు. కానీ నేతల మధ్యనే సఖ్యత లేదు. అది వాస్తవం. ఏ పార్టీ నియోజకవర్గంలో అధికారంలో ఉంటే మిగిలిన కూటమి పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నేతలు వ్యతిరేకిస్తున్నారు. నామినేటెడ్ పదవులు తమకు దక్కకపోవడంతో పాటు పనుల కేటాయింపులో కూడా తమకు ప్రాధాన్యత దక్కడం లేదన్న అసహనం, అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తుంది. మద్యం షాపులు, ఇసుక, కాంట్రాక్టు పనులు వంటి విషయాల్లో తమకు అన్యాయం జరుగుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు.? అసంతృప్తి.. అసహనం... కూటమి ప్రభుత్వం ఇటు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మరొకవైపు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. కానీ నేతల మధ్య సమన్వయం లేమి కూటమి కొంపముంచుతుందేమోనన్న ఆందోళన ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు పిఠాపురం నియోజకవర్గమే తీసుకుంటే అక్కడ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే అక్కడ జనసేనలోనే రెండు నుంచి మూడు గ్రూపులున్నాయి. ఇక టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య పొసగడం లేదు. ఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. లోకల్ ఎన్నికల్లో దెబ్బతీసి ఎమ్మెల్యేను అధినాయకత్వం ముందు దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తుందంటున్నారు. అదే జరిగితే కూటమిలోని మూడు పార్టీలకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్నుపోట్లు తప్పవని కూటమి పార్టీ నేతలే అంటుండటం విశేషం. అయితే మరో మూడు నాలుగు నెలల సమయం ఉండటంతో అప్పటికి పరిస్థితి చక్కబడే అవకాశాలున్నాయన్న ఆశలు మాత్రం నేతల్లో కనిపిస్తుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఏపీలో 'స్క్రబ్‌టైఫస్' కే కలకలం

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో 'స్క్రబ్ టైఫస్' కేసులు కలకలం రేపుతున్నాయి. నల్లిని పోలిన చిన్న కీటకం కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం అధికం. జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి. చికిత్స ఆలస్యమైతే మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీసి ప్రాణాంతకం కావచ్చు. నెల్లూరు జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయి. పరిసరాల శుభ్రత, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. లక్షణాలు కనిపిస్తే రక్త పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఏపీలో 'స్క్రబ్ టైఫస్' కేసులు నమోదయ్యాయి.. నల్లిని పోలిన ఒక చిన్న కీటకం కుడితే ఈ స్క్రబ్‌టైఫస్ బారినపడతారు. ఇది ఇళ్లలో పెద్దవాళ్లు, పిల్లలను కుడుతుంది.. కాకపోతే ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు స్క్రబ్ టైఫస్ టెన్షన్ మొదలైంది. కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ కీటకాలు ఇప్పుడు అన్ని చోట్లకూ వ్యాపించాయంటున్నారుఒక కీటకం కుడితే నల్ల మచ్చ వస్తుంది. ఏడు రోజుల పాటు జ్వరం ఉంటుంది. డెంగీ లాగే కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌కు దారి తీసి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. లక్షణాలను బట్టి యాంటీ బయోటిక్స్‌తో నయం చేయవచ్చు. కొన్నిసార్లు ఐసీయూ చికిత్స కూడా అవసరం అవుతుందని చెబుతున్నారు వైద్యులు.తాజాగా నెల్లూరు జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయి. కావలి, వెంకటేశ్వరపురం, మనుబోలు, ఎన్టీఆర్‌నగర్‌లో ఈ ఏడాది 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా స్క్రబ్ టైఫస్ బాధిత కుటుంబ సభ్యులతో పాటుగా ఆ చుట్టుపక్కల వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? అని టెస్ట్‌లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరికైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి జీజీహెచ్‌కు పంపుతున్నారు. ఈ టైఫస్ జ్వరం నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేయాలని సూచిస్తున్నారు డాక్టర్లు.ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ ఇంట్లో పాత దిండ్లు, పరుపులు, మంచాలు, పరుపులు వంటివి తీసివేయడం మంచిదంటున్నారు. ఈ కీటకాలు రాత్రి వేళల్లో ఎక్కువగా దాడి చేసే అవకాశం ఉందంటున్నారు. అందుకే పిల్లల కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలని సూచిస్తున్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి అమానుషం

- సిపిఐ

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై బూట్ విసిరిన న్యాయవాదిని బార్ కౌన్సిల్ నుంచి తొలగించాలని పట్టా రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ బీజేపీ దృష్టిలో పడడం కోసం ఆర్ఎస్ఎస్ కనుసన్నల ఆశీర్వాదాలు ఉంటే ఉన్న స్థానం పొందవచ్చు అని తో జస్టిస్ గవాయిపై బూటు ఆ లాయర్ విసిరాడన్నారు భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటన ఇది అని ఆయన పేర్కొన్నారు గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు వెనుకబడి వర్గాలపై ఉన్న దేశానికి ప్రతీకాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ సాయి కార్యదర్శి ఎండి గౌస్ సిపిఐ కార్యదర్శి రాము ఎఐటిసి మండల కార్యదర్శి దేవేంద్ర సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు చిదంబరం ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు అంజి ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ ఏఐవైఎఫ్ నాయకులు నందు కార్యదర్శి రోహిత్ చిన్న మధు బాబు పాత గుంతకల్ అమ్మాయిలు పాల్గొన్నారు




# జనవాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే చిర్రి






పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలు, వినతులు ఎమ్మెల్యే అందజేశారు. ప్రజల అర్జీలను శ్రద్ధగా స్వీకరించిన ఆయన, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కల్పించేందుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర జనసేన అధ్యక్షుడు వై. శ్రీనివాస్, వీరమహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, లీగల్ సెల్ ప్రతినిధి బి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



పౌర్ణమి సందర్భంగా మద్దికేర గ్రామంలోవేసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాల యంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు నిజరూప దర్శనాన్ని కల్పించారు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



కర్నూల్ లో నేడు రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తో కలిసి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి కర్నూల్ నగరంలోని ధర్నా చౌక్ నందు ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## దళితుడు అయినందుకే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారు ప్రజా సంఘాలు భారీ ర్యాలీ

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవై దళితుడు అయినందుకే ఆ లాయర్ బూటు దాడి పాల్పడ్డారని ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించారు మంగళవారం పట్టణంలో డివైఎఫ్ఐ 5వ కేపీఎస్ అవాచ్ ఎస్ఎఫ్ ఐ ప్రదర్శన ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై మతోన్మాద న్యాయవాది రాకేష్ కిషోర్ కోట్లు అందరు చూస్తుండగానే తన బూటు ని సరడం దేశంలో నేర్పుకున్న దుస్థితికి అర్థం పడుతుందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి



సురేంద్రబాబు పట్టణ కన్వీనర్ వై శ్రీనివాసులు రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ చౌక్కా సునీల్ కుమార్ సిఐటియు పట్టణ కార్యదర్శి పిపిఎస్ పట్టణ కమిటీ మారుతి ప్రసాద్ కెపిఎస్ పట్టణ అధ్యక్షులు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు జడ్డీపై దాడికి యత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలి

ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):



సుప్రీంకోర్టు గోయల్ సనాతన ధర్మాన్ని కించపరచరనే అక్కసుతో ఒక సీనియర్ న్యాయవాది అయిన రాకేష్ కిషోర్ తాను సనాతన ధర్మ పరిరక్షుణ్ణి నంటూ ప్రచారం చేసుకునేందుకు కుట్రపన్ని ఈ దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన, సుప్రీంకోర్టు మీదనే దాడీ చేయడానికి పూనుకోవాడం హేయమైన చర్యఅని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు యర్రగొండ పాలెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లోని బాబాసాబ్ అబెంద్కర్ విగ్రహం దగ్గర అన్ని పార్టీలకు చెందిన పలువురు పాల్గొని నిరసన తెలియజేసారు ....ముందుగా సిపిఐ పార్టీకీ చెందిన జిల్లా కార్యవర్గసభ్యుడు దేవెండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రింకోర్టు జడ్డి గోయల్ మీద తన కాలి భూటుతో దాడి చెయబోవడం దారుణమని తెలిపారు సనాతన ధర్మం తలకేక్కిన లాయర్ విచక్షణ కొల్పోయి జడ్జి మీదకక దాడియత్నానికి ప్రయత్నించడం దారుణ మని తెలిపారు ఈ కార్యాక్రమంలో వైసీపీ రాష్ట్ర పార్టీ అనుబంద సంస్ధనాయకులు సింగా ప్రసాద్ సిపిఐ మండల కార్వదర్శి బాణాల రామయ్య చెన్నయ్య లతో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు ....

## కూరగాయలు ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు అంగన్వాడి సూపర్వైజర్ పుష్ప

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):




కూరగాయలు ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విడపనకల్లు అంగన్వాడి సూపర్వైజర్ పుష్ప పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఆవుల గి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక వారోత్సవాల్లో భాగంగా ఆకుకూరలు కూరగాయల పోషక విలువలు గురించి ఆ గ్రామ ప్రజల కు వివరించారు చిరుధాన్యాలైన జొన్నలు సజ్జలు వంటి వాటిని ద్వారా వంటల్లో వండించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశుభ్రతకు మారుపేరుగా గుంతకల్ పురపాలక కార్యాలయానికి పేరు తీసుకురావాలి అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



గుంతకల్ పురపాలక కార్యాలయానికి పరిశుభ్రతలో మొదటి స్థానాన్ని తీసుకొచ్చేందుకు పారిశుద్ధ్యకార్మికులు కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు మంగళవారంఆంధ్రకార్పొరేషన్ స్వచ్ఛ వారియర్ అవార్డును గుంతకల్లుకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు లింగమూర్తి అందుకున్న నేపథ్యంలో మంగళవారం అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి లింగమూర్తిని అభినందించారు ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరు గుంతకల్ పురపాలక కార్యాలయాన్ని రాష్ట్రంలోనే ప్రధమంగా నిలపాలని ఆమె ఆకాంక్షించారు

## వేతనాలు చెల్లించండి ఎంఈఓ కు వినతిపత్రం


గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల నుండి ఆయాలుగా పనిచేస్తున్న గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు అందించలేదని తమకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలని మంగళవారం ఎంఈఓ మస్తానావుకు ఆయాలు వినతి పత్రం అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మధ్యాహ్నం భోజనం వండడంలో వడ్డించడంలో సహాయకారిగా ఉంటున్నామని దీంతో పాటు పాఠశాలను శుభ్రం చేయడం వంటివి కూడా తాను చేస్తూ ఉన్నామని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాము పాఠశాలల్లోనే పనిచేస్తూ ఉన్నామని అయితే ఇంతవరకు ప్రభుత్వం నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు ఆదేశం మేరకు కనీస వేతనం 18000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు

## స్నేహదీప్తి, సాయి చంద్రశేఖర్ ల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవలూటి శంకర్....

ఏలూరు, (శుభోదయం న్యూస్):



ఏలూరు పట్టణంలో శ్రీ సూర్య కన్వెన్షన్ హాల్ లో జరిగిన స్నేహితులు శ్రీ వెంకట సుభాష్ రాష్ట్ర నాయకులు గారి కుమార్తె స్నేహదీప్తి, వరుడు సాయి చంద్రశేఖర్ ల వివాహ మహోత్సవానికి వెళ్ళి నూతన వధూవరులను “రజక విద్యా సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఆశీర్వదించారు”. శంకర్ తో పాటు వీర్లపాటి విజయలక్ష్మి తెనాలి, మరియు లక్ష్మి తెనాలితదితరులు ఈ వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించినవారిలో ఉన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ,విద్యా ,వైద్య ,సంక్షేమ రంగాలను నీరుగార్చారని ,కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ఎండ గట్టాలని,అలాగే వైసీపి చేపట్టబోయే కార్యక్రమాల అమలు కార్యాచరణ ,పార్టీ బలోపేతం కు తీసుకోవాల్సిన చర్యలు గురుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశనిర్దేశం చేశారని కదిరి బాబురావు తెలిపారు.

## ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సముచిత స్థానం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



క్రియశీలకంగా కష్టపడిన ప్రతీ కార్యకర్తను పార్టీ కచ్చితంగా గుర్తిస్తుంది దానికి ఉదాహరణ ఈ మధ్యన విడుదలైన కార్పొరేషన్ ల డైరెక్టర్స్ ఒక ప్రక్కన రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా భావించే నారా చంద్రబాబు నాయుడు ఆగుడుజాడల్లో నడుస్తూ కష్టకాలంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుర్తిస్తూ ఒక్కొక్కరిని రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులకు ఎంపిక చేస్తూ ఏలూరు పార్లమెంట్ ను,చింతలపూడి నియోజకవర్గంను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా అనునిత్యం ఆలోచించే బలరామకృష్ణులు,కంప్యూటర్ టెక్నాలజీ కన్నా వేగంగా మేధాశక్తికీ పదునుపెడుతూ డైరెక్ట్ చేయగల యువ కెరటాలు శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి,శ్రీ సొంగా రోషన్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజానీకం

## ప్రభుత్వ వసతి గృహాలు ఆకస్మిక రికార్డుల తనిఖీ

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రభుత్వ బిసి బాలుర బాలికల వసతి గృహాలను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి మహాలక్ష్మి రికార్డులు, తనిఖీలు చేపట్టి పలు రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ వసతి గృహాలలో మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు ప్రతి విద్యార్థి అటెండెన్స్ కచ్చితంగా ఉండాలని వసితి గృహాలలో విద్యార్థుల ముఖచిత్ర అటెండెన్స్ త్వరలో అందుబాటులోకి వస్తుందని టాయిలెట్ బాత్రూమ్స్ శుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహముల అధికారులు ప్రసాద్, రఘురామరాజు, శారద పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో ముగ్గురికి పదేసి వేల జరిమానా

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

ఏలూరు జిల్లా చింతలపూడిలొ మద్యం మత్తులో వాహనం నడిపిన ముగ్గురు యువకులకు ఒక్కొకరికి పది వేల రూపాయల జరిమానాను చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబు మంగళవారం చింతలపూడి కోర్టు లో విధించారని చింతలపూడి ఎస్సై కె.సతీష్ కుమార్ తెలిపారు.ఇటీవల మండలంలో ఎండపల్లి గ్రామంలో వాహనాల తనిఖి చేస్తుండగా మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు ఉండడం తో వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి మంగళవారం చింతలపూడి కోర్టు లో హాజరు పరచగా, జూనియర్ సివిల్ జడ్జి గౌ.మధు బాబు ప్రథమ తప్పిదంగా భావించి ముగ్గురు ఒక్కొకరికి పది వేల రూపాయలు జరిమానా విధించారు అని ఎస్సై సతీష్ తెలిపారు.మరల ఇలా మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా మరియు జైలు శిక్ష విధిస్తారని గౌ.న్యాయ మూర్తి హెచ్చరించారు అని ఎస్సై సతీష్ తెలిపారు.

# గ్రామపంచాయతీ ఆదాయ వనరుల పై శిక్షణ సమావేశం





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూల్ జిల్లా సిబెళగల్ మండల కార్యాలయము లో గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులపై ఎంపీడీవో ఎంపీడీవో రాణమ్మ శిక్షణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలోగ్రామ పంచాయతీ స్వంత ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులుకు,సర్పంచులుకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఎంపీడీవో రాణమ్మ మరియు టి ఓ టి లు శిక్షణ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణమ్మ మరియు టిఓటిలు గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను ఎలా సమకూర్చుకోవాలని వివరిస్తూ గ్రామాలలో ప్రతి ఇంటికి ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు అలాగే గ్రామ అభివృద్ధి పనులు చేపట్టాలి గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాలలో గ్రామ పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టి వండర్లను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# హెచ్ పి సిఎల్ కంపెనీలో మాకు డ్రిల్ అవగాహన





సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

మండలంలోని కడప రాజంపేట హైవే పక్కన ఉన్న హెచ్పిసిఎల్ భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో మంగళవారం సిబ్బందితో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించామని కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ చిన్నారావు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ పి సి ఎల్ లోని ఎమర్జెన్సీ-1 లో 201-ఎ లోని ట్యాంకు వద్ద డీజిల్ లీక్ అవడంతో దాన్ని కంట్రోల్ చేసేందుకు సిబ్బంది పనిచేస్తుండగా స్పానర్ కిట్టు కింద పడడంతో మంటలు చెలరేగాయి. అక్కడ ఉన్న వర్కర్లు చూసి ఫైర్, ఫైర్ అనే గట్టిగా అరవడంతో హెచ్ పి సిఎల్ సిబ్బంది ఫైర్ ఎక్కడో చూసుకొని సైరన్ మ్రోగించారు. సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో పెట్రోల్ డిపో సిబ్బంది సహకారంతో పోమ్, వాటర్ లతో మంటలను అదుపు చేశారు. అక్కడ ఇద్దరు వర్కర్లకు స్వల్ప గాయాలతో ప్రమాదం స్వల్ప గాయాలతోజరగడంతో వారిని స్ట్రక్చర్ పై మెడికల్ క్యాంపుకు తీసుకొచ్చే సన్నివేశాన్ని మాక్ డ్రిల్ చేసి చూపించారు. అలాగే ఎమర్జెన్సీ-2లో డీజిల్ పైపు ఫిల్టర్-ఎ వద్ద డీజిల్ ఓవర్ లీక్ అవుతుండడంతో అక్కడి వర్కర్లు దానిని మరమ్మత్తు చేస్తుండగా స్పానర్ కిందపడి మంటలు చెలరేగాయి. ఫైర్ అయిందని అక్కడ ఉన్న ఉద్యోగి గట్టిగా కేకలు వేయడంతో హెచ్ పీ సి ఎల్ సిబ్బంది మరోసారి సైరన్ మ్రోగించారు. సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను అదుపు చేసేందుకు డిసిపి ఆపరేట్ చేయడం జరిగింది. ఇక్కడ కూడా పోమ్, నీటితో మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో కూడా ఇద్దరు



వర్కర్లు స్వల్పంగా అస్వస్థకు గురి కావడంతో వారిని సిబ్బంది స్ట్రక్చర్ పై మెడికల్ క్యాంపు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు వారిని పరిశీలించి ప్రథమ చికిత్స చేసి ఎమర్జెన్సీ వన్ లోని ఇద్దరినీ కడప రిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేయగా వారిని అంబులెన్స్ లో తరలించారు. అన్ని విభాగాల వారు మాక్ డ్రిల్ బాగా చేశారని కర్మా గారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ చిన్నారావు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఒక డ్రామా లాంటిదని ఇది మన మాక్ డ్రిల్ కు రిహాల్సిస్ లాంటిది అన్నారు. ఫ్యాక్టరీలో రెండు నెలలకు ఒకసారి ఫైర్ డ్రిల్ చేయాలన్నారు. చట్ట ప్రకారం ప్రతి 6 నెలలకు ఒకసారి మాక్ డ్రిల్ చేసుకోవాలన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతం ఎక్కడో తెలుసుకుని అక్కడ ఉన్న తోటి ఉద్యోగిని కాపాడుకోవాలన్నారు. అలాగే సంస్థను ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ పీ సి ఎల్ డిపో మేనేజర్ సతీష్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, పైప్ లైన్ డిజిఎం ఓబయ్య, కడప ఏజీ అండ్ పి మానస్, సెక్యూరిటీ సూపర్వైజర్ సిద్ధారెడ్డి, హెచ్ పీ సి ఎల్ సిబ్బంది, పైప్ లైన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తి రూరల్ లో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బొజ్జల బృందమ్మ స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ చెక్కులను పంపిణీ చేశారు.శ్రీకాళహస్తి రూరల్ మండలం నందు సుమారు తొమ్మిది లక్షల నాలుగు వేల రూపాయల చెక్కులను పదునాలుగు మంది లబ్ధిదారులకు పంపిణి చేసిన బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి జి.లక్ష్మి ఇనగలూరు,ఎం.శివ కుమార్ తొండమనాడు,పి.వేణు ఊరందూరు,ఆర్.వెంకటయ్య వేడం గ్రామం కె.వెంకటేష్ రెడ్డిపల్లి,ఎ.ముని చైతన్య ఊరందూరు పి.శేఖర్ బ్రహ్మానపల్లి,జి.శివయ్య కాపుగున్నేరి,వై.ధరణి యార్లపూడి మధురంభ యార్లపూడి సి.వెంకటేశ్వర రెడ్డి అమ్మపాలెం కృష్ణమనాయుడు కమ్మకోత్తూరు సాయి సునీల్ ఎంపేడు మొదలైన గ్రామాల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు అభ్యర్థించిన పలువురి అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపించిన తొమ్మిది లక్షల నాలుగు వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్వయంగా గడపగడపకు తిరుగుతూ పంపిణీ చేయడం జరిగిందని సీఎంఆర్ఎఫ్ ద్వారా నిర్భాగ్యులకు సహాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అత్యధికంగా సహాయం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్ సీ ల వద్ద సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు ధర్నా( సీఐటీయు)


ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం, యర్రగుంటపల్లి పీహెచ్ ల వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుపై ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి తమ సమస్యల పరిష్కారానికి మెమోరాండాన్ని అధికారులకు అందజేశారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపు పై చింతలపూడి మండలంలోని రాఘవపురం, ఎర్రగుంటపల్లి పిహెచ్ సి లవద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవపురం పి హెచ్ సి వద్ద ధర్నా చేస్తున్న ఆశలను ఉద్దేశించి చింతలపూడి మండల సిఐటియు కన్వీనర్ నత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తక్షణ డిమాండ్లు పరిష్కరించాలని, పిహెచ్ సి వైద్యులు చేస్తున్నటువంటి సమ్మెకు సిఐటియు, ఆశా యూనియన్ మద్దతు తెలియజేస్తున్నాయని వైద్యుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాఘవపురం పిహెచ్సి నుండి పుష్ప రాణి, ఎర్రగుంటపల్లి పిహెచ్సి నుండి ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు పుణ్యవతి, మండల నాయకులు సరళ, అశ్విని, సంపూర్ణమ్మ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పీహెచ్సీల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# గడపగడపకు వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన బొజ్జల బృందమ్మ





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తి రూరల్ లో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బొజ్జల బృందమ్మ స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ చెక్కులను పంపిణీ చేశారు.శ్రీకాళహస్తి రూరల్ మండలం నందు సుమారు తొమ్మిది లక్షల నాలుగు వేల రూపాయల చెక్కులను పదునాలుగు మంది లబ్ధిదారులకు పంపిణి చేసిన బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పంపిణీ చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి జి.లక్ష్మి ఇనగలూరు ఎం.శివ కుమార్ తొండమనాడు,పి.వేణు ఊరందూరు ఆర్.వెంకటయ్యా వేడం గ్రామం కె.వెంకటేష్ రెడ్డిపల్లి ఎ.ముని చైతన్య ఊరందూరు పి.శేఖర్ బ్రహ్మోనపల్లి జి.శివయ్యా కాపుగున్నేరి వై.ధరణి యార్లపూడి,మధురంభ యార్లపూడి సి.వెంకటేశ్వర రెడ్డి అమ్మపాలెం కృష్ణమ నాయుడు కమ్మకోత్తూరు సాయి సునీల్ ఎంపేడు మొదలైన గ్రామాల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు అభ్యర్థించిన పలువురి అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపించిన తొమ్మిది లక్షల నాలుగు వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్వయంగా గడపగడపకు తిరుగుతూ పంపిణీ చేయడం జరిగిందని,సీఎంఆర్ఎఫ్ ద్వారా నిర్భాగ్యులకు సహాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అత్యధికంగా సహాయం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):




కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వాల్మీకి జయంతి సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ.. రామాయణ మహా కావ్యాన్ని రచించిన వ్యక్తిగా ప్రతి హిందువు పూజించాల్సిన మహా ఋషి వాల్మీకి అని, అయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. వేట వృత్తిగా అడవుల్లో బోయవాడిగా జీవిస్తున్న సమయంలో ఒక ప్రాణం తీయడం ఎంత తప్పో తెలుసుకుని ఘోర తపస్సు చేసి, ఋషిగా మారిపోయిన వాల్మీకి చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. మహర్షిగా మారిన తర్వాత 23 వేల శ్లోకాలు, 4 లక్షల ఎనభైవేల పదాలతో రామాయణ మహా కావ్యాన్ని రచించి, కోట్లాదిమంది భారతీయులకు ఇదిగో, ఇదీ రాముడంటే, ఇదీ రాముని చరిత్ర అని తెలియచేసిన గొప్ప మనిషి వాల్మీకి. ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠం రామాయణం. అటువంటి మహా గ్రంథాన్ని కోట్లాది హిందువులకు కానుకగా ఇచ్చిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, నిర్వహిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బోయ, వాల్మీకి కులస్థుల విజ్ఞప్తి మేరకు యువనేత నారా లోకేష్ హామీ ఇచ్చిన విషయం, అందుకు అనుగుణంగా గత ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఉదయం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు

# నకిలీకి చిరునామా జగన్ రెడ్డిడా.యం.ఉమేష్ రావు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



తన జీవితమంతా అబద్దానికి, మోసానికి,ద్రోహానికి ప్రతిరూపంగా ఉంటూ, ఆహారంలో, విద్యలో, వైద్యంలో కల్తీని నిరంతర ప్రక్రియగా మార్చి వేసిన జగన్ రెడ్డి నకిలీకి చిరునామా అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.అన్నమయ్య జిల్లా, ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసారని, టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయం పై దర్యాప్తు జరుగుతోందని, అంతకు ముందుగానే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.వైసీపీ హయాంలో కల్తీ మద్యం తాగి చాలామంది చనిపోతే, అసెంబ్లీ సాక్షిగా వైసీపీ మంత్రి జోగి రమేష్ ఆ మరణాలను అవహేళన చేశారని, అదే ప్రస్తుత కూటమి పాలనలో కల్తీ మద్యాన్ని పట్టుకొని, నిందితులపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సీఎం చంద్రబాబు తన పక్షపాతం రహిత పాలన తమది అని మరోసారి రుజువు చేశారని గుర్తు చేశారు.కల్తీ మద్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చిరునామాగా మార్చివేసి, ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేసి, కల్తీ మద్యం అమ్మి, ప్రజల ప్రాణాలతో ఆడుకున్న జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండలం భాకరాపేట సమీపంలోని 11 వ బెటాలియన్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ మండలమీట్ క్రీడా ఎంపికలలో సిద్దవటం బ్రాహ్మణ వీధి లోని శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ మరియు ఖో ఖో ఆటలతో ఉత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు.అండర్ 17 కబడ్డీ పోటీలలో పదవ తరగతి చదువుచున్న రాంచరణ్,సాయి యశ్వంత్ ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో కబడ్డీ నందు తొమ్మిదవ తరగతి చదువుచున్న మనోజ్ , యశ్వంత్ రెడ్డి , ఎనిమిదవ తరగతి చదువుతున్న షేక్ సమీర్ ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో వాలీబాల్ నందు 10 వ,తరగతి కి చెందిన గణేష్, మౌలాలి,సాయి యశ్వంత్, రాంచరణ్ ఎంపికయ్యారు, ఖోఖో బాలుర విభాగంలో కేశవకుమార్, అయూబ్, చెన్న కేశవ రెడ్డి, మోహన్, ప్రణయ్ కేశవ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బాలికల విభాగంలో పల్లవి, సహస్ర,సాయి కీర్తన, హిమ వందన, సువర్ణ,స్వప్న,వైష్ణవి,శాన్వి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో సత్తా చాటి విజయకేతనం ఎగురవేసిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ రేవతి దేవి, పాఠశాల ఇంచార్జ్ రాజేష్ అభినందించారు.

## ఘనంగామహర్షి వాల్మీకి జయంతి కమాండెంట్ ఆనంద రెడ్డి

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



11వ పోలీసు బెటాలియన్ భాకరాపేట, కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు 11వ పటాలములో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ గౌరవ కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి గారు హాజరైనారు. ముందుగా కమాండెంట్ గారు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గారు సంస్కృత సాహిత్యంలో పేరు గల కవి అని మరియు రామాయణాన్ని రచించినటువంటి సుప్రసిద్ధ కవి. ఇతనిని ఆదికవిని కూడా పిలుస్తారు. అని చెప్పి కొనియాడినారు. ఈ కార్యాక్రమంలో కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి గారు, అసిస్టెంట్ కమాండెంట్/ డి.ఎస్.పి శ్రీ కె వెంకట రెడ్డి గారు, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి రాజశేఖర్ గారు మరియు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ఆ గ్రామస్తులు దొంగలకు భయం పుట్టేలా విజిల్ మోగిస్తూ గస్తీ కాస్తున్నారు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్ స్టేషన్ గ్రామంలో అర్ధరాత్రి ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు గ్రామంలో పోలీసులతోపాటు విజిల్ మోగిస్తూ వ్యాపారస్తులు రాత్రులు గస్తీ నిర్వహిస్తున్నా లక్కవరం గ్రామస్తులు ఈ మధ్యకాలంలో లక్కవరం లో జరిగిన దొంగతనం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని వ్యాపారస్తులు చెప్తున్నారు. ఏదేమైనప్పటికీ తమ గ్రామం తమ బాధ్యతగా వ్యాపారస్తులు దొంగలకు భయం పుట్టించేలా నిర్ణయం తీసుకుని రోజుకి ఆరుగురు గ్రామంలో విజిల్ మోగిస్తూ పర్యటించేలా నిర్ణయం తీసుకున్నారు.అయితే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసి ఉంది అని గ్రామస్తులు సంబంధిత అధికారులు కోరుతున్నారు

## శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధ మహోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):




పామూరు పట్టణం సిఎస్పురం రోడ్డులో గల వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి గంధ మహోత్సం దర్గా వద్ద మంగళవారం ఆవిష్కరించారు. దర్గా కమిటీ ఉపాధ్యక్షులు షేకే మీరా మోదిన్ మాట్లాడుతూ పామూరులో గత 48 సంవత్సరాల నుండి కులాలకు మతాలకు అతీతంగా జరుపుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధము మరియు ఉరుసు12-10-2025 ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరుగును. ఈ గంధమోత్సవ కార్యక్రమానికి భక్తులు అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. వచ్చిన భక్తులకు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, తెల్లవారు జామున 5 గంటలకు భక్తులకు గంధం, తాంబూలాలు, తీర్థ ప్రసాదాలు కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి దర్గా ప్రెసిడెంట్ షేక్ పులి ఖాసిం, ఉపాధ్యక్షులు షేక్ మీరా మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శి కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, ట్రెజరరి షేక్ హాజీ గౌస్, కమిటీ సభ్యులు పత్తు మస్తాన్, (పులి )షేక్ నాయబ, డీజే షేక్ గౌస్ బాషా, షేక్ గయాజ్, షేక్ మహబూబ్ పీరా, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఫోటో రెండు వాల్ పోస్ట్ ఆవిష్కరిస్తున్న ముస్లిం సోదరులు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల తీరు మారలేదు

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల తీరు మారలేదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు.ఆలయం సమీపంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్టేట్లను వారు పరిశీలించారు.ఆలయ ఒకటవ రెండవ మూడవ గేట్లు నుండి ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు నాలుగో గేట్ నుండి బయటకు వస్తే చెప్పులు లేకుండా ఎండలో తారు రోడ్డు మీద కాళ్ళు కాలుతూ తట్టుకోలేక పరిగెడుతున్నారని వాట్సాప్ లలు,పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించారు.మంచిదే కానీ కాంట్రాక్టర్లకు కొమ్ము కాసే విధంగా దానికోసం మొదట కార్పెట్ ఏర్పాటు చేశారు. రోడ్డుపైన కూల్ పెయింట్ వేశారు.మళ్లీ కొబ్బరి మట్టలతో పందిళ్ళు ఏర్పాటు చేశారు.చివరగా రేకుల షెడ్లను ఏర్పాటు చేశారు.ఆలయ నిధులు ఈ విధంగా దుర్వినియోగం చేయడం సరైన పద్ధతి కాదు.ఎట్టకేలకు రేకుల షెడ్డు ఏర్పాటు చేయడం మంచిదే.అయితే భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్ లలో కార్లు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి వెళ్ళిపోతున్నారు.లక్షలాది రూపాయలు కార్ పార్కింగ్ ద్వారా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్లు దీనిపైన సరైన సూచనలు చేయకపోవడం,ఆలయ అధికారులు దీనిపైన సమగ్రమైన బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ షెడ్ల వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన విధంగా మారిపోయాయి. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసినా భక్తులకు వేతనం తప్పడం లేదు.నీడలో ఏమో వాహనాలు మళ్లీ ఎండలో భక్తులు అనే పరిస్థితి ఏర్పడింది.అధికారుల మొద్దు నిద్ర వీడి ఏసీ గదుల నుండి బయటకు వచ్చి భక్తులు వేతలను గమనించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలం మేకవారిపల్లె గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు సిద్దుల బాలసుబ్బారెడ్డి గారి కుమారుడు సిద్దుల వెంకటరమణారెడ్డి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మేకవారిపల్లె గ్రామానికి వెళ్లి, మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం వెంకటరమణారెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి మరియు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన నిబద్ధత కలిగిన వ్యక్తి. ఆయన అకాల మరణం గ్రామానికి, కుటుంబానికి తీరని లోటు. పార్టీ తరపున అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ లక్ష్మీనరసిరెడ్డి, పార్టీ నాయకులు ప్రవల్లాద్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు

## బాణాసంచా తయారీ కేంద్రాలపై తనిఖీలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జంగారెడ్డి గూడెం డిఎస్పీ శ్రీ యు రవిచంద్ర పర్యవేక్షణలో, జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ శ్రీ ఎం వి సుభాస్ ఎస్ఐ జబ్బర్ పోలీస్ సిబ్బందితో కలిసి జంగారెడ్డి గూడెం పరిధిలో ఉన్న బాణాసంచా తయారీ మరియు నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం వి సుభాస్ మాట్లాడుతూ దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు వ్యక్తులు అక్రమంగా బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందిందని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందుగా బాణా సంచ కేంద్రాలపై తనిఖలు చేసి నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాణాసంచా తయారీకి సంబంధించిన కేంద్రాలు సంబంధిత అధికారుల యొక్క అనుమతు లతో మాత్రమే నడపాలి. పేలుడు పదార్థాలు నిల్వ చేసేటప్పుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలి.అనుమతులు లేని వారు తయారీ లేదా విక్రయాలు చేపడితే ఎక్సప్లసివేస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అక్రమ బాణాసంచా తయారీ లేదా నిల్వ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 112 కు లేదా జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. బాణసంచా తయారీ కేంద్రాల వద్ద సదరు కేంద్రాల యొక్క యజమానులు ఇసుక ను నీటిని అందుబాటులో ఉంచాలని ఎటువంటి ప్రమాదాలు సంభవించిన ఎదుర్కోవడానికి కావలసినటువంటి చర్యలను తీసుకోవాలని. 18 సంవత్సరాల లోపు మైనర్ యొక్క బాల బాలికలను తయారీ కేంద్రాల వద్ద లేదా విక్రయాల వద్ద వినియోగించరాదని దానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరికలు జారీ చేసినారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే జరగకుండా తగిన చర్యలు తీసుకొనడం చాలా శ్రేయస్కరమని ప్రజల యొక్క ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం కాని జరగకుండా ప్రభుత్వం వారి యొక్క అనుమతులు పొందిన వారి మాత్రమే బాణ సంచా నిలువలు గాని తయారీ గాని చేయాలని,ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు బాణా సంచా తయారీలో అజాగ్రత్త వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. చిన్న పొరపాటు కూడా ప్రాణ నష్టం కలిగించవచ్చు. కాబట్టి ఎవరూ చట్ట విరుద్ధంగా బాణా సంచా తయారీ లేదా నిల్వలు చేయరాదు. జంగారెడ్డి గూడెం పోలీస్ సిబ్బంది ఈ తనిఖీలను కొనసాగిస్తూ, ప్రజల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా రు అని ఇన్స్పెక్టర్ ఎం వి సుభాస్ తెలియ చేసినారు.

## డిజిటల్ బుక్ కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నియోజకవర్గ నేతల సమక్షంలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):




కూటమి పాలనలో అన్యాయానికి గురైన వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, ప్రజల కోసం పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ప్రారంభించారని కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. మంగళవారం కనిగిరి పార్టీ కార్యాలయంలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైయస్ఆర్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టేవారికి భవిష్యత్తులో తప్పక చర్యలు ఎదురవుతాయని, జగన్ అండగా ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన కొనసాగుతుందని, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. సోషల్ మీడియా వేదికలపై కూడా అణచివేత కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇకపై పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని, అన్యాయానికి గురైనవారు వెబ్‌సైట్ ద్వారా లేదా 040-49171718 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, గతంలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటింటికి చేర్చిన ఏకైక సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని దద్దాల నారాయణ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పరిశీలకులు షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, భువనగిరి వెంకటయ్య, పులి శాంతి, సూరసాని మోహన్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియాలకు చెక్...?

**జలుగుమిల్లి ఎస్ ఐ క్రాంతి కుమార్**

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):



ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా దాడులు చేపట్టారు. ఎస్ ఐ క్రాంతి కుమార్ ధైర్య వంతమైన చర్యతో ఇసుక మాఫియాల దోపిడీకి తాత్కాలికంగా చెక్ పడింది. గత కొద్ది రోజులుగా కొవ్వూరు ఇసుక ర్యాంప్ నుంచి రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా తెలంగాణ వైపు భారీ లారీలలో ఇసుక తరలింపులు జరుగుతున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎస్ ఐ వాసం క్రాంతి కుమార్ ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో రాత్రులు పర్యవేక్షణ చేపట్టారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో సిబ్బంది సాయంతో ఐదు అక్రమ ఇసుక లారీలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజా సంపదను దోచుకునే వారెవరైనా చట్టం ముందు సమానమే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేము నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎస్ ఐ తెలిపారు. ఇలాంటి అక్రమ రవాణా ఏ మూలలో జరిగినా వదిలిపెట్టం, అని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే ఈ రకమైన ఇసుక మాఫియాలను అణచివేయగలమని ఆయన అభిప్రాయ పడ్డారు. పోలీసుల ఈ కఠిన చర్యతో ఇసుక మాఫియాలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యాయి. స్థానిక ప్రజలు ఎస్ ఐ క్రాంతి కుమార్ ధైర్యాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి కఠిన చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అరాచకం

**న్యాయవాది వారాది నాగరాజు**

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై న్యాయవాది చెప్పు విసరడం అమానిసమని సీనియర్ న్యాయవాది వారాది నాగరాజు తీవ్రస్థాయిలో ఖండించారు మంగళవారం బారాసోసియేషన్ అధ్యక్షుడైన బి జయరాం ఆధ్వర్యంలో జరిగినది ముఖ్యంగా నిన్నటి దినమున భారత దేశ అత్యున్నత న్యాయస్థానం నందు జరిగిన సంఘటనపై ఈ సమావేశం జరిగినది భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి న పై అక్కడ ఉన్నఒక న్యాయవాది ప్రధాన న్యాయమూర్తి పై చెప్పులు విసిరి దాడి చేయడానికి గుంతకల్ న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి మరియు దాని తర్వాత అప్పటిదాకా భారత ఉపఖండంలోని వివిధ రకాల జాతుల ఆచారాలకు సాంప్రదాయాలకు మొదలైన వాటిని కలిపి ఒక నూతన సమానత్వానికి భావన కలిగిన భిన్నత్వంలో ఏకత్వంగా ఉండే నూతన ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మించుకోవాలని రెండు సంవత్సరాలకు పైబడి చర్చించుకుని రాసుకున్నటువంటి రాజ్యాంగంలో స్వతంత్రపతి కలిగిన న్యాయవ్యవస్థ నిర్మాణం చేసుకున్నాం ఈ న్యాయ వ్యవస్థకు సుప్రీంకోర్టు మరియు అందులోని ప్రధాన్ న్యాయమూర్తి అనువారు ఒక శిరస్సు లాంటివాడు అలాంటి ప్రధాన్ న్యాయమూర్తి పైన చెప్పులు విసరడం అనేటటువంటి చర్యను అందరూ ఖండించాల్సింది ముఖ్యంగా ప్రజలకు రక్షణ కల్పిస్తున్నటువంటి పేద ప్రజలకు వారి హక్కులకు ఆటంకం కలగకుండా రక్షణగా ఉన్నటువంటి కోర్టుల పట్ల బాధ్యతగా ఉండవలసిన న్యాయవాది అగౌరవంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడానికి ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంగా ఖండించాలి ఈ చర్యను న్యాయవ్యవస్థపై దాడిగా భావించాలి అని ఇటువంటి దాడులు ఎవరు చేసినా ఉపేక్షించకూడదని ఈ రాకేష్ వర్మ అనే ఉన్మాదిని ఉన్మాద న్యాయవాదిని వెంటనే అతనిలా డిగ్రీ ని రద్దు చేస్తూ అతను అతనిపై చట్టం పరమైన చర్యలు తీసుకొని న్యాయ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థ లోని పెద్దలపైన ఉన్నదని భావిస్తున్నాం. అలాగే ఈ సంఘటన జరగడం వలన ఈరోజు భారతదేశ న్యాయవ్యవస్థలో చీకటి రోజుగా భావించాలి అని న్యాయవాద మిత్రులు బారాసోసియేషన్ సభ్యులు ఏకకంఠంతో ఈ చర్యను ఖండించడం జరిగిందిఈ సమావేశానికి భారతదేశం వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు భారత అసోసియేషన్ సెక్రెటరీరమేష్ మరియు తిమ్మప్ప భారసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాదులు రాజావళి వెంకట్ నాయుడు నాగ శేషు మొదలగు వారందరూ సమావేశం హాజరై ఈ సంఘటన పట్ల ఈ సంఘటనసంఘటనను ఖండిస్తూ ఈరోజు అడ్వకేట్ కోర్టు వర్క్ ను అప్స్ చేయడం జరిగినది.

## బ్రహ్మంగారి మఠం గ్రామమునందు శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):




బ్రహ్మంగారిమఠం మండలంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు పురస్కరించుకొని సాయంకాలం 5 గంటలకు బ్రహ్మంగారిమఠం దేవస్థానం ఎదురుగా ఉన్న శ్రీ రామాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమగును. బ్రహ్మంగారి రథం తిరిగే పురవీధుల గుండా శోభాయాత్ర జరుగును. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, సోదర సోదరీమణులు, విద్వాంసులు, కళాకారులు పాల్గొని జయప్రదం చేయవలెనని కోరుచున్నాము. ఇందులో భాగంగా శ్రీ శ్రీ శ్రీ అచలా నంద స్వామి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారు పాల్గొని, వాల్మీకి మహర్షి ప్రాశస్త్యాన్ని, శ్రీరామచంద్రుడి ఔన్నత్యాన్ని వివరించెదరు. ప్రసంగం అనంతరం ప్రసాద వితరణ, అల్పాహార ఏర్పాట్లు చేయడమైనది. ఇట్లు వాల్మీకి మహర్షి సేవాసమితి, బ్రహ్మంగారి మఠం.


## రైతుల సమస్యను పరిష్కరించిన తొట్టంబేడు రెవెన్యూ అధికారి సుజాత

తొట్టంబేడు,రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



మండలంలోని బోనపల్లి పంచాయతీ రెవెన్యూ పరిధిలో ఎల్పిఎం నెంబరు 1266, సర్వే నెంబర్లు 24, 25 లలో ప్రభుత్వ భూమి బాటను ఓ వర్గం వారు ఆక్రమించుకున్నారని మరో వర్గం ఆరోపించి గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి.విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి సుజాత మండల తాహసిల్దార్ భారతి ఆదేశాల మేరకు మంగళవారం పోలీసులు, రైతులు, పెద్ద మనుషుల సమక్షంలో ప్రభుత్వ భూమి బాటకు హద్దులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. సత్వరంగా స్పందించి రైతుల సమస్యను పరిష్కరించిన రెవెన్యూ అధికారి సుజాత కు బోనపల్లి గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి



'నా కెరీర్ లో అక్టోబర్ నెలను మరచిపోలేను. ఎందుకంటే దాదాపు పద్దెనిమిది ఏళ్ల క్రితం నేను నటించిన తొలి చిత్రం "హ్యాపీడేస్" 2007లో ఇదే నెలలో విడుదలై, ఘన విజయం సాధించి, నా కెరీర్ నే మలుపు తిప్పింది. అందుకే నా జీవితంలో అక్టోబర్ మాసం గుర్తుండి పోయింది. ఇప్పుడు కానిస్టేబుల్ చిత్రం కూడా ఇదే నెలలో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి' అని హీరో వరుణ్ సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో ఈ చిత్రాన్ని మలచడం జరిగింది. కమర్షియల్, ఎంటర్టైన్మెంట్, సందేశం వంటి అంశాలను మిళతం చేసి రూపొందించడం జరిగింది" అని అన్నారు. నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి సెన్సార్ యు/ఎ సర్టిఫికెట్ లభించింది. ఈ నెల 10న చిత్రాన్ని భారీగా విడుదల చేయబోతున్నాం. ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని చూపించాం. అమ్మాయిలతో పాటు తల్లి తండ్రులు కూడా ఈ సినిమాను చూడాలి" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది. నిర్మాత కథను నమ్మి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే ఈ సినిమా తెరపైకి వచ్చింది" అని అన్నారు.

# ఆ ఇద్దరు హీరోల కోసం ఏదైనా చేస్తా



యంగ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి 'కేజీఎఫ్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'తెలుసు కదా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తుండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం దీపావళి కానుకగా.. అక్టోబర్ 17న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన శ్రీనిధి శెట్టి వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది. తాజాగా, శ్రీనిధి ఆసక్తికర కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. ఇందులో భాగంగా యాంకర్.. మహేష్ బాబు, ఎన్టీఆర్‌తో అవకాశాలు వస్తే మీరు ఏ హీరోతో చేస్తారని ప్రశ్నించగా.. శ్రీనిధి స్పందిస్తూ.. "ఒకేసారి ఆ ఇద్దరితో నటించే అవకాశం వస్తే నేను కచ్చితంగా ఆ చిత్రాలను చేస్తాను. ఈ ప్రాజెక్ట్స్ కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి పని చేస్తాను. మహేష్ బాబు, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం రావడం కోసం ఎంతో మంది సెలబ్రిటీలు ఎదురుచూస్తుంటారు. అలాంటికి ఇద్దరి సినిమాల్లో నాకు ఒకే సారి చాన్స్ వస్తే ఎవరు వదులుకోరు. వారిద్దరూ పాన్ ఇండియా స్థాయిలో ఎంతో మంచి ఆదరణ సొంతం చేసుకున్నారు. కాబట్టి వారి కోసం నేను ఏమైనా చేస్తాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం శ్రీనిధి కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



# దీపావళి బరి నుంచి తప్పుకున్న 'లిక్'

కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్' సినిమాతో హిట్ అందుకుని ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీ అయిపోయాడు. త్వరలో ప్రదీప్ డ్యూడ్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ రెండు సినిమాలు దీపావళి బరిలో ఉన్నాయి. రెండు ఒకేసారి రిలీజ్ కాబోతుండటంతో.. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' మూవీని వాయిదా వేసినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. రెండు ఒక రోజు గ్యాప్‌తో విడుదల చేయడం చిత్రబృందానికి ఇష్టం లేకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా, ఈ విషయంపై మూవీ మేకర్స్ స్పందిస్తూ ట్విట్టర్ ద్వారా అధికారిక ప్రకటనను విడుదల చేశారు. "ఈ రెండు సినిమాలు ఒకే ట్రాక్‌పై ఉన్న రెండు రైళ్లలాగే ఎదురెదురుగా ఢీకొనడం ఎవరికీ ఉపయోగపడదు. మా ప్రియమైన హీరో ప్రదీప్ రంగనాథన్ పట్ల నిజమైన ప్రేమతో ఈ రెండు చిత్రాల వెనుక ఉన్న కృషిని గౌరవిస్తూ.. మేము లిక్ విడుదల వాయిదా వేస్తున్నాం. ఈ సినిమా డిసెంబర్ 18న రిలీజ్ చేయాలని ఆలోచనాత్మకంగా నిర్ణయించుకున్నాము. మైత్రీ మూవీస్ సమన్వయం చేసుకోవడానికి మేము ఎంత ప్రయత్నించినా.. మాకు ఒక విషయంపై ఒక అభిప్రాయం రాలేకపోయాము. రెండు సినిమాలు ఒకదానికొకటి పోటీ పడకుండా.. దేనికదే ప్రకాశించేలా వాయిదా వేయడం తెలివైన పని అని మేము నమ్ముతున్నాము. ప్రదీప్ రంగనాథన్, డ్యూడ్ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సంతోషకరమైన దీపావళికి ఘన విజయం సాధించాలని కోరుతున్నాము" అని రాసుకొచ్చారు. కాగా, ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటిస్తున్నారు.ఈ రొమాంటిక్ కామెడీ మూవీని స్టార్ హీరోయిన్ నయనతార భర్త విఘ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఎస్ జె సూర్య, యోగిబాబె, గౌరీ జీ కిషన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను సెవెన్ స్క్రీన్ స్టూడియోస్, రౌడీ పిక్చర్స్ బ్యానర్‌పై నయనతార, లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు.

# విశ్వక్ సేన్, కేవీ అనుదీప్ కాంబోలో 'ఫంకీ'.. టీజర్ వచ్చేది అప్పుడే




టాలీవుడ్ యువ నటుడు విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్నతాజా చిత్రం 'ఫంకీ'. వరుస ఫ్లాప్‌లతో సతమవుతున్న విశ్వక్ ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాకు జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌ను అక్టోబర్ 10న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుంది.

# లాజిక్‌లెస్ కామెడీతో 'మిత్రమండలి' ట్రైలర్



ప్రియదర్శి, విష్ణు, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్ఎమ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిత్రమండలి'. అక్టోబరు 16న థియేటర్లలోకి రానుంది. కొన్నాళ్ల క్రితం రిలీజైన టీజర్, పాటలు ఆకట్టుకోగా.. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. నిర్మాత బన్నీ వాస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఫన్నీగా ఉంది. 'జాతిరత్నాలు' తరహాలో నవ్వించడమే మూవీ టీమ్ లక్ష?్యంగా పెట్టుకున్నట్లు కనిపించారు. వెన్నెల కిశోర్, సత్య తదితరులు కూడా కామెడీతో నవ్వించేలా కనిపిస్తున్నారు. దీపావళి బరిలో 'మిత్రమండలి'తో పాటు కిరణ్ అబ్బవరం 'కె ర్యాంప్', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతున్నాయి.